ప్రజాశక్తి

బుధవారం 14 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మోసం చేసిన బిజెపిపై పోరాటం

- 16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో ప్రజలంతా పాల్గొనాలి
- గ్రామాల్లో రైతు, కౌలురైతు, ప్రజా సంఘాల ప్రచారం

2 లో

మాట్లాడుతున్న ఎపి జెసి జిల్లా చైర్మన్ శ్రీనివాసరావు, వేదికపై జెసి నాయకులు

ఉద్యోగుల పట్ల ప్రభుత్వం కఠినత్వం

ఉద్యమ కార్యాచరణపై చర్చించిన ఎపి జెసి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ఏపీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏపీ జేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక ఎన్‌జిఒ హోంలో జేఏసీ జిల్లా చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఉద్యమ కార్యాచరణపై జెసి సభ్య సంఘాలు చర్చించాయి. ఉద్యోగులకు రావలసిన బకాయిలు జి.పి.ఎఫ్, ఏ.పీ.జి.ఎల్.ఐ, సరెండర్ లీవ్, డి.ఎ, పిఆర్‌సి బకాయిలు,

2లో

యార్డుకు పోటెత్తిన మిర్చి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డుకు మంగళవారం రైతులు టిక్కీలను భారీగా తీసుకువచ్చారు. సీజన్ ప్రారంభమైన తర్వాత గత రెండు రోజులనుంచి యార్డుకు టిక్కీల తాకిడి పెరిగింది. యార్డుకు ఒకే రోజు లక్షన్నర టిక్కీలు రావడంతో గుంటూరు-చిలకలూరిపేట-సత్తెనపల్లి మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. పెద్ద ఎత్తున లారీలు, ట్రాక్టర్లలో మిర్చి టిక్కీలు తరలివస్తున్నాయి. మిర్చి యార్డుకు కిలో మీటరు దూరం వరకు ఎటుచూసినా ఈ వాహనాలతోనే రహదారులు కిక్కిరిసిపోతున్నాయి. కర్నూలు, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి ఎక్కువగా సరకు వస్తోంది.

వివిధ ప్రాంతాల నుంచి మంగళవారం 1,49,013 టిక్కీలు రాగా పాత నిల్వలతో కలిపి 1,39,129 టిక్కీలు అమ్ముడుపోయాయి. ఇంకా 1,01,807 టిక్కీలు నిల్వ ఉన్నాయి. వివిధ ప్రాంతాల నుంచి ఎక్కువ సరుకు రావడంతో మంగళవారం యార్డు కిటికిటలాడింది. ధరల ఆశించినంత లేకపోవడం వల్లరైతులు నిరాశకు గురయ్యారు. గతేడాది ఇదేరోజుల్లో గరిష్ట ధర రూ.25 వేల వరకు పలికింది. గత 10 రోజుల్లో క్వింటాళ్‌కు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు తగ్గింది. సరుకు ఎక్కువగా వస్తుండటంతో వ్యాపారులు ధరలను క్రమంగా తగ్గిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అయినకాడికి అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం గృహ అవసరాల కోసం ఎక్కువగా వ్యాపారులు మిర్చి కొనుగోలు చేసి కోల్డ్ స్టోరేజీలకు తరలిస్తున్నారు. మరో 20 రోజుల్లో పచ్చళ్లసీజన్ ప్రారంభం అవుతుండటంతో రిటైల్‌లో మిర్చికి గిరాకి పెరిగింది. మరో రెండునెలల్లో మామిడి కాయలు రానున్న నేపథ్యంలో గృహ అవసరాలకు వినియోగదారుల నుంచి మిర్చి కొనుగోలుకు అవకాశం ఉండటంతో కొత్తసరుకు డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది వర్షాభావం వల్ల దిగుబడి కూడా తగ్గుతుందనే అంచనాల నేపథ్యంలో రైతులనుంచి సరుకు కొనుగోలుకు

2లో

బాధితుల సంఖ్య తగ్గుముఖం : కలెక్టర్

2 లో

కానిస్టేబుల్ బెదిరించి

లైంగిక దాడి

న్యాయం కోసం పోలీసుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు

మీడియా ఎదుట బాధితురాలి ఆవేదన

ప్రజాశక్తి - దాచేపల్లి

కానిస్టేబుల్ లైంగిక హింస వల్ల గర్భాన్ని కోల్పోయాను.. నా చిన్న పాపను గదిలో బంధించి ఆమెను చంపుతానే బెదిరిస్తూ నన్ను పలుమార్లు లైంగిక హింసలుకు గురిచేశాడు.. అతనిపై ఫిర్యాదు చేస్తుంటే ఏ ఒక్క పోలీస్ అధికారి కూడా స్పందించడం లేదు... అని దాచేపల్లికి చెందిన మహిళ వాపోయారు. ఓ కేసు విషయంలో తన భర్తను కాపాడతానంటూ కానిస్టేబుల్ వెంకట్ నాయక్ నమ్మించాడని, అది జరగాలంటే తన లైంగిక కోర్కెలు తీర్చాలని బెదిరించాడని చెప్పారు. అప్పుడు తాను మణ్ణెల్ల గర్భిణినని, తాను

2లో

ఆరేళ్ల చిన్నారి హత్య

హతమార్చిన తల్లి, ప్రియుడు

నార్త్ మెయిన్‌లో

పిల్లలకు భోజనాలు పెడుతున్న కమిషనర్ తదితరులు

ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - మాచర్ల

బతుకుదేరువు కోసం దేశం విడిచివెళ్లినా పుట్టి పెరిగిన ప్రాంతాన్ని మర్చిపోకుండా ఇక్కడ సేవలు అందించటం అభినందనీయమని, ఎన్ఆర్ఐ క్రిష్ణప్రసాద్ లాంటి వారు సమాజానికి అవసరమని మున్సిపల్ కమిషనర్ డి.వెంకటదాసు అన్నారు. ఎన్ఆర్ఐ క్రిష్ణప్రసాదు మనవడు పుట్టిన రోజు సందర్భంగా మిత్రుల సహకారంతో స్థానిక సూర్యకిరణ్ దివ్యాంగుల పాఠశాల, వివేకానంద అనాధ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు కమిషనర్ ప్రారంభించారు. సమాజంలో నేను, నా అనే భావన బాగా పెరిగిందన్నారు. ఎన్ఆర్ఐ క్రిష్ణప్రసాద్ లాంటి వారు కొందరు అటువంటి భావనకు దూరంగా వారు సంపాదనలో కొంత భాగాన్ని అన్నార్తులకు సహాయంగా అందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మెట్టు గోవిందరెడ్డి, క్రిష్ణప్రసాద్ మిత్రులు ఉప్పుతోళ్ళ రమేష్, గాడిపర్తి శ్రీనివాసరావు, ఉప్ప ప్రసాదు, ఓరుగంటి చెన్నకేశవరావు, డైరక్టర్ జనార్ధనరాణి, విజలక్ష్మీదుర్గా, జ్ఞానమ్మ, సుల్తానా, ఫణి పాల్గొన్నారు.

యార్డుకు పోటెత్తిన మిర్చి

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారులు ముందుకు వస్తున్నారు. అయితే ధరలను మాత్రం ఆశించిన స్థాయిలో పెంచడంలేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గత వారం కంటే ఈ వారం ధరలు ఏమాత్రమూ పెరగడలేదు. సాధారణ రకాలు ధర క్వింటాళ్ కనిష్ట ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.20,500 పలికింది. మేలు రకాల సరుకు కూడా ధరలు తక్కువగానే నమోదయ్యాయి. ప్రధానంగా తేజ,బాడిగ రకాలు కనిష్ట ధర క్వింటాలు రూ.8వేలు, గరిష్ట సగటు ధర రూ.21,500 పలికింది. సాధారణరకాల్లో కామన్ వెరైటీ 334 రకం కనిష్టంగా రూ.8 వేలు, గరిష్టంగా 20,500, నెంబరు 5 కనిష్టంగా 9 వేలు, గరిష్టంగా రూ.20 వేలు, 273 రకం రూ.13,500 నుండి రూ.20,500, 341 రకం రూ.10 వేలు, 21,500, 4884 రకం రూ.13 వేలు, రూ.18 వేలు, సూపర్-10 రూ.13,500 నుండి రూ.17300 ధరలు వచ్చాయి. నాన్ ఎసి స్పెషల్ వెరైటీల్లో తేజ కనిష్టంగా రూ.8వేలు. గరిష్టంగా రూ.21, 500, బాడిగ కనిష్ట ధర రూ.10 వేలు, రూ.21,000, దేవనూరుడీలక్స్ రూ.11 వేల నుండి రూ.20 వేలు ధర పలికాయి.

కానిస్టేబుల్ బెదిరించి లైంగిక దాడి

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించకున్నా కానిస్టేబుల్ వెంకటనాయక్ లైంగిక దాడి చేయడంతో తాను గర్భాన్ని కోల్పోయానని బోరున విలపించారు. ఇంత జరిగినా తన భర్తను కాపాడలేదని, స్టేషన్‌లో ఉంచి కొట్టారని చెప్పారు. చిన్నపాప ఇంట్లో ఉన్నప్పుడు కూడా లైంగిక దాడి చేశాడని, పాపను గదిలో బంధించి లైంగికంగా తనకు లొంగకపోతే పాపను చంపుతానని బెదిరించి పలుమార్లు లైంగిక దాడి చేశాడని అన్నారు. ఇప్పుడు తననూ చంపుతానంటూ బెదిరిస్తున్నాడని,తీ హింసలను తట్టుకోలేని తాను జిల్లా దిశా పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించగా వారు దాచేపల్లికి వెళ్లాలని చెప్పారని, అక్కడికి వెళ్లి సిఐను కలవగా ఎస్ఐను కలవాలన్నారని, ఎస్ఐను కలవగా డీఎస్పీని కలవాలన్నారని, ఇలా పలుమార్లు స్టేషన్ చుట్టూ తిప్పించుకుంటున్నారేగాని న్యాయం చేయడం లేదని ఆవేదనకు గురయ్యారు. తనను వేధించిన కానిస్టేబుల్‌కే పోలీసులు వత్తాసు పలుకుతున్నారని కన్నీరు పెట్టుకున్నారు.

మోసం చేసిన బిజెపిపై పోరాటం

- 16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో ప్రజలంతా పాల్గొనాలి
- పలు గ్రామాల్లో రైతు, కౌలురైతు, ప్రజా సంఘాల ప్రచారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజలంతా పోరాడాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఈనెల 16న గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్ జయప్రదం కోసం నియోజకవర్గంలోని నాదెండ్ల, అప్పాపురం, ఏలూరు, మానుకొండ వారి పాలెం, పసుమర్తి, తాతపూడి, మురికిపూడి గోపాల వారి పాలెం, కావూరు లింగంగుంట్ల, ఎండుగంపాలెం తదితర గ్రామాల్లో మంగళవారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరలివ్వాలని, కార్మికులకు కనీస వేతనం రూప26 వేలు అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులను ఏడాదిలో 200 కల్పించడంతోపాటు రోజు వేతనం రూ.600 చెల్లించాలన్నారు. కౌలు రైతులకు భూ యజమనితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలన్నారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు సీటు 2 ప్లస్ 50శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలన్నారు. కేరళ తరహా రుణ ఉపశమన చట్టం చేయాలన్నారు. కార్మిక వాడలుగా ప్రసిద్ధి చెందిన గణపవరం తదితర ప్రాంతాల్లో పరిశ్రమలన్నీ మూసివేతకు గురవుతున్నాయని, అయినా ప్రభుత్వాలకు పట్టడం లేదని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారాలు వేయడం మినహా సాధించిందేమీ లేదన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోసచి పెడుతున్నారన్నారు. అవినీతిని రూపుమాపడం, నల్లడబ్బు జనం ఖాతాల్లో వేయడం, ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు తదితర హామీలతో ప్రజల్ని బిజెపి మోసం చేసిందని మండిపడ్డారు. వీటి నుండి జనం దృష్టి మరల్చేందుకు మతం పేరుతో మంటలు పెడుతున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ప్రచారంలో నాయకులు టి.బాబురావు, ఎస్.లూథర్, టి.ప్రతాపరెడ్డి, పి.వెంకటేశ్వర్లు, ఎం.విల్సన్, డి.వరహాలు పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

కృష్ణా నదిలో ఇసుక తవ్వితే చర్యలు : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రభుత్వ అనుమతులు లేకుండా కృష్ణా నదిలో ఇసుక తవ్వితే చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శిశంకర్ అన్నారు. మంగళవారం అచ్చంపేట మండల పరిధిలోని కోనూరు ఇసుక రీచ్‌ల వద్ద కృష్ణానదిని ఆయన పరిశీలించారు. జిల్లా సరిహద్దు మ్యాప్‌ను చూసిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర పర్యావరణ ఆదేశాల ప్రకారం పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకూడదని చెప్పారు. పల్నాడు జిల్లా పరిధిలో కృష్ణా నది వెంబడి 11 ఇసుక రీచ్ లో ఉన్నాయని, ఆరు చోట్ల ఇసుక నిల్వలున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిరోజు రీచ్‌లను పర్యవేక్షించలేదని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. కృష్ణా జలాల బోర్డులు, పర్యావరణ అనుమతులు ఇచ్చేంతవరకు డివిజన్ మండల స్థాయి రెవెన్యూ అధికారులదే ఈ బాధ్యతన్నారు. ఇదిలా ఉండగా కోనూరు లంక భూముల సమస్యలపై రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

విద్యుద్ఘాతంతో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణానికి చెందిన కౌలు రైతు పొలంలో విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా షాక్‌కు గురై మృతి చెందాడు. పట్టణంలో రవి స్వీట్స్ షాపు నడిపే కొత్తకాపు శంకర్‌రెడ్డి (60) చాలా ఏళ్లుగా శ్రీరామప్ప గుడి మాన్యాన్ని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఎప్పటి లాగే ఈ ఏడాది కూడ వరి పంట వేశాడు. మంగళవారం బోర్ దగ్గర వైర్లు సరిచేయాటానికి వెళ్ళి విద్యుత్ షాక్‌కు గురై శంకర్‌రెడ్డి మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు. పిల్లలిద్దరికీ వివాహాలయ్యాయి.

చోరీ జరిగిన ఇంట్లో క్లూస్ టీమ్ పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని రామాటాకీస్ సమీపంలో, సవేరా లాడ్జీ బజారులో ఆదివారం రాత్రి చోరి జరిగింది. ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగలగోట్టి 5 సవర్లు బంగారం దొంగిలించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే టీచరు షేక్ సుభాని ఇంటిలో ఇంటి తాళాలు,కప్ బోర్డు తాళాలు పగలగోట్టి బంగారు గొలుసు, చెవి దిద్దులు తదితర చోరికి గురయ్యాయి. సుభాని, అతని భార్య శుక్రవారం సొంత ఊరు గుంటూరుకు వెళ్లారు. ఆదివారం రాత్రి వచ్చి చూడగా నగలు చోరికి గురైనట్లు తెలుసుకోని సోమవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం గుంటూరు నుండి క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు. పట్టణ పోలీసుస్టేషన్‌కు సమీపంలో ఉన్న ఇళ్ళలో తరుచూ దొంగతనాలు జరుగుతుండటం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో పోలీసుస్టేషన్ ప్రక్కనే ఉన్న బస్టాండ్ వెనుక రిటైర్డు బ్యాంక్ మేనేజరు ఇంటిలో దొంగతనం జరిగింది. శుక్రవారం ఇక్కడ దొంగతనం చేసిన రోజే మరి కొన్నిచోట్ల కూడ దొంగలు చోరికి ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది.

ఉద్యోగుల పట్ల ప్రభుత్వం కఠినత్వం

(మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, 12వ పిఆర్‌సికి సంబంధించి తాత్కాలిక భతి మంజూరు చేయటం తదితర డిమాండ్లపై చర్చించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణ యథావిధిగా ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని, ఉద్యోగ సంఘాలతో అనేకసార్లు మంత్రుల కమిటీ చర్చలు జరిపిందని, అనేకసార్లు వాయిదాల పద్ధతిలో ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినా ఏదీ ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుందని, పిల్లల స్కూలు, కాలేజీ ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఉద్యోగులకు చెల్లించవలసిన రూ.21వేల కోట్ల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జెఎసి గుంటూరు జిల్లా కన్వీనర్ ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను తక్షణం క్రమబద్ధీకరించాలని, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలని, వారిపై అజమాయిషి ఒక్క డిపార్ట్మెంట్‌కు మాత్రమే ఉండాలని, ఎఎన్ఎంలకు యాప్‌ల భారం తగ్గించాలని, డిమాండ్ చేశారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ శాఖల సంఘ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు హాజరై ఉద్యోగుల కనీస అవసరాలు తీర్చే వరకు ప్రభుత్వంపై తమ పోరాటం ఉంటుందని, అప్పటివరకు అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేశ్శారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, ఎస్టీయు నాయకులు పెదబాబు, ఎపిటిఎఫ్ 1938 నాయకులు వేళాంగిణిరాజు, ఎపిటిఎఫ్-257 నాయకులు బసవలింగారావు, వివిధ ఉద్యోగ సంఘ నాయకులు అగ్రికల్చర్ అసోసియేషన్ సురేష్, ఖజానా శాఖ ఆంజనేయులు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

బాధితుల సంఖ్య తగ్గుముఖం : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ప్రస్తుతం వాంతులు, విరోచనాలు తదితర అస్వస్థత లక్షణాలతో వున్నవారి సంఖ్య తగ్గుముఖం పట్టిందని, పూర్తిస్థాయిలో తగ్గేవరకు ప్రత్యేక సర్వే బృందాలు ఇంటింటికి వెళ్లి ముందస్తు జాగ్రత్త చర్యలు తెలియజెప్పి, ఆత్మస్థైర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్‌లో వైద్యారోగ్య శాఖ, మున్సిపల్, ఇంటింటి సర్వే కోసం ఏర్పాటు చేసిన బృందాలతో కలెక్టర్ సమావేశమయ్యారు. వాంతులు, విరోచనాల లక్షణాలున్న వారిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వే బృందాలు వైద్య ఆరోగ్య శాఖ అందించే కరపత్రాలను, అవసరమైన మందులను పంపిణీ చేయడంతో పాటు అస్వస్థత లక్షణాలతో వున్న వారికి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అస్వస్థతకు గల కారణాలు ఇప్పటికీ తెలియరాలేదని, తాగునీటి శాంపిల్స్ ఫలితాలు రావాల్సి వున్నందున ప్రస్తుతం నగరపాలక సంస్థ ట్యాంకర్ల సరఫరా చేస్తున్న తాగునీటిని మాత్రమే కాచి చల్చార్చి తాగాలని అన్నారు. కొద్దిపాటి అస్వస్థ లక్షణాలున్నా ప్రత్యేక మెడికల్ క్యాంపులకు వచ్చి వైద్య సేవలు పొందాలని ప్రజలకు తెలియజెప్పాలని, లక్షణాలను బట్టి స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రం, జిల్లా ఆసుపత్రులలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తారాన్ని అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే బృందాల పర్యవేక్షణ అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించిన పారిశుధ్యం, తాగునీటి పైప్ లైన్లకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. సమావేశంలో నగర కమిషనర్ కీర్తి చేకూరి, ప్రత్యేకాధికారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ టి.రమేష్, డాక్టర్ నిర్మలాగ్లోరి, రీజనల్ డైరెక్టర్ శోభారాణి జిఎంసి అధికారులు పాల్గొన్నారు.

పట్టణ వార్డుల్లో టిడిపి విస్తృత సమవేశం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ పొందుపరిచిన కార్యాచరణలపై టిడిపి శ్రేణిలు నడుంబిగించాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణపరిధి 20, 23, 24, 25 వార్డుల్లో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పార్టీ వర్గాలకు అత్యంత కీలకమని అన్నారు. అభివృద్ధి సంక్షేమం పేరిట అధికార పార్టీ చేస్తున్న కుట్ర, కుతంత్రాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీలో పొందుపరచిన సూపర్ సిక్స్ పథకాలు, మ్యానిఫెస్టోలో అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి చైతన్య పరచాలన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, ఖుద్దూస్, పెండేల వెంకట్రావు, త్రిమూర్తులు, బోయపాటి అరుణ, అన్నం పిన్నారావు, దివి అనిత, బ్రహ్మేస్వరరావు, పినపాటి రవీంద్ర, కొండా రమాదేవి, దేసు యుగంధర్, కరిముల్లా, డాక్టర్ శివ, హైమారావు, నాగూర్, ఫణిదపు దుర్గ, రావి తేజ, వసంతం అశోక్ పాల్గొన్నారు

చిరువ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం రాధా రంగా నగర్ లో నలుగురు చిరు వ్యాపారులకు, ఒక టిఫిన్ బండి, మూడు తోపుడుబండ్లను, తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు ఆర్థిక సహకారంతో మంగళవారం తెలుగుదేశం నాయకులు అందజేశారు. అదేవిధంగా నాలుగు పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున రూ.20 వేల ను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం, షేక్ నాగూర్ వలి, కామినేని సాంబశివరావు, ఈ పూరి కోటేశ్వరరావు,వంగూరి వెంకటేశ్వరరావు, కోనపురెడ్డి దామోదర్, కాట్రగడ్డ రాధా, కాట్రగడ్డ లక్ష్మి తదితర మహిళలు పాల్గొన్నారు.

10వ తరగతి మార్కుల లిస్టు పోయినది

1986-87లో పెదనందిపాడు మండలం అన్నపర్రులోని K.S.R.Z.P. పాఠశాలలో కందుల పద్మజా D/o కె.కోటేశ్వరరావుకు చెందిన రోల్ నెం. 0212297 ఒరిజినల్ 10వ తరగతి మార్కుల లిస్టు పోయినది. పెదనందిపాడులో జిరాక్స్ తీయించు కోవడానికి రాజుపాలెం నుండి వెళుతుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్‌కి తెలుపగలరు. **నెం.99516 48999**

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 333/2015

బిట్వీన్

కొమ్మినేని శివ మరియు వగైరాలు. ....వాదులు

వర్సెస్

బొల్లేపల్లి కోటేశ్వరమ్మ మరియు వగైరాలు ...ప్రతివాదులు

టూ

11వ ప్రతివాది: జాగర్లమూడి అరుణ కుమారి, భర్త గోరంట్ల కిరణ్ కుమార్, టీచర్, జెడ్.పి.పి హైస్కూల్, పెదమక్కెన గ్రామం, సత్తెనపల్లి మండలం

పై నెంబర్ దావాలో మీకు నోటీసులు శ్రీ కోర్టు వారు పలుమార్లు పంపినప్పటికి మీరు తీసుకొకపోవుటవలన శ్రీ కోర్టు వారు నోటీసు నిమిత్తం ఆర్డర్ వేసియున్నారు. కావున మీ హాజరు నిమిత్తం తేదీ 15-03-2024న వాయిదా ఉన్నది. వాయిదా రోజు ఉదయం గ 10.30 లకు మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలసినదిగా కోరుచున్నాము. లేనిచో మీ పరోక్షమున దావా ను తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారు అనుమతితో)

వాయిదా తేదీ :15-03-2024 ఇట్లు

కొల్లా వెంకటేశ్వరరావు,

న్యాయవాది, సత్తెనపల్లి

సెల్ నెం: 9885541166

ఎన్నికలకు సమాయత్తం కండి

వైసిపి నాయకులతో రీజనల్ కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు గెలుపే లక్ష్యంగా పని చేయాలని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పార్టీ నాయకులకు సూచిం చారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజక వర్గ సమన్వయ కర్తలు, పరిశీలకులతో గుంటూరు పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో మంగళ వారం రాత్రి ఆయన సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక విషయంలో సిఎంజగన్ జగన్ సామాజిక న్యాయం పాటించారని అన్నారు.నియోజకవర్గాలలో ఇంచార్జీలను మార్పు చేసి, కొత్తవారికి అవకాశాలు ఇస్తున్నారని అన్నారు.పార్టీ పెట్టినప్పటి నుండి,2014లో ఓటమి తరువాత ప్రతి పక్షపార్టీల నుండి అనేక దాడులను ఎదుర్కొన్నామని అన్నారు. ఇప్పటికీ బూత్ కమీటీలు పూర్తి కాని నియోజకవర్గాలు త్వరగా పూర్తి చేసుకొవా లన్నారు.రానున్న 50 రోజులు ఎన్నికలకు కీలకమని అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదని అమరావతి రాజధానికి వైసిపి వ్యతిరేకం అంటూ టిడిపి ,దానికి అనుకులంగా వ్యవహరించే కుట్రలను తిప్పికొట్టాలని, ఈ విషయాల్ని ప్రతి సమావేశంలో ప్రస్తావిస్తూ ప్రజాలకు తెలియజేయాలన్నారు.

మంగళగిరిలో వైసిపి హ్యాట్రిక్ తథ్యం

మంగళగిరిలో వైసిపి ఇప్పటికే రెండు సార్లు విజయం సాధించిందని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో మరోమారు విజయం సాధించి తీరుతామని, నియోజకవర్గంలో వైసిపి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని విజయసాయి రెడ్డి అన్నారు. గుంటూరు పార్లమెంటు స్థానంతో పాటు పార్లమెంట పరిధిలోని ఏడు నియోజకవర్గాలు ఈస్ట్, వెస్ట్, తెనాలి, పొన్నూరు, తాడికొండ, మంగళగిరి, పత్తిపాడులో విజయానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. నేతల్లో అసంతప్తి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ సమన్వయకర్తలు, శాసనసభ్యులు, అందరూ సంతప్తితో ఉన్నారని చెప్పారు. పార్టీలోకి ఎవర్ని తీసుకుంటే పార్టీ బలోపేతం అవుతుందో వారి పేర్లు కూడా చర్చించామని, అందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తామని తెలిపారు. మార్పు చేసిన నియోజకవర్గాల్లో మాత్రమే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తు న్నామని, పేర్లు ప్రకటించని నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు ఉండదని గుర్తించాలని అన్నారు. సమావేశానికి ఎమ్మెల్యేలు కిలారు వెంకట రోశయ్య, అన్నబత్తుని శివ కుమార్, మేకతోటి సుచరిత, ఎమ్మెల్సీలు ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, లేళ్ల అప్పిరెడ్డి, పార్లమెంటు పార్టీ ఇంచార్జ్ ఉమారెడ్డి వెంకటరమణ, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు డొక్క మాణిక్య వరప్రసాద్, నియోజకవర్గాల సమన్వయకర్తలు గంజి చిరంజీవి,నూరీ ఫాతిమా,బలసాని కిరణ్ కుమార్,నియోజకవర్గ పరిశీలకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

న్యాయం చేయాలని బంధువుల ఆందోళన

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ :ద్విచక్ర వాహనాన్ని లారీ ఢికొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం గండ్లూరు అడ్డరోడ్డు సమీపంలో సోమవారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన పగిడిపాటి సురేష్ (26) మృతి చెందాడు. పాకాలపాడు లో జరుగుతున్న శుభకార్యానికి వెళుతుండగా మార్గమధ్యంలో గండ్లూరు అడ్డరోడ్డు వద్ద క్రోసూరు వైపు నుండి సత్తెనపల్లి వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతునికి భార్య సుబ్బులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లారీని పోలీస్టేషన్ కు తరలించి అచ్చంపేట మండలం తాడువాయి కి చెందిన లారీ డ్రైవర్ బుడావత్ కాళేశ్వర నాయక్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం రాజేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలని సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ వద్ద బంధువులు ఆందోళన చేశారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. డిఎస్పీ కార్యాలయ

ప్రాంగణంలో సీజ్ చేసిన లారీలో వున్న మిర్చి టిక్కిలను రైతులు మరోక లారీలో లోడ్ చేస్తున్న నేపథ్యంలో విషం తెలుసుకున్న మృతుని బంధువులు పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ పోలీసులు బాదితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE :: GUNTUR

O.S. 1624/2022

Between :

VALAPARLA RAJESH .... Plaintiff

AND

SHAIK KHAJA .... Defendant

To,

SHAIK KHAJA, S/o Shaik Khaja Nijamuddin, R/o D.no. 18-22-29, Baraemampanja Centre, Old Guntur, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీపై వాది బాకీ వసూలు నిమిత్తం మరియు ఇతర పరిహారముల నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను, తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం పేపరు ప్రకటన జారీ చేసియున్నారు. కనుక, ది. 28-2-2024న ఉదయం 10-30 గం.లకు పై చెప్పిన కోర్టువారి ఎదుట హాజరై, యీ దావాలో మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల దావా మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 28-2-2024

ఆరణి శ్రీనివాసరావు

వాది తరపు న్యాయవాది, గుంటూరు.

సెల్ : 92915 44093

IN THE COURT OF THE 5th ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA

I.A. No.347/2023 in O.S.No.69/2023

Between:

Basava Adilakshmi ...Petitioner/Plaintiff

and

Talapareddy Anjireddy and others ...Respondents/Defendants

To: R1: Talapareddy Anjireddy, S/o. Lova Raju, Hindu, aged 70 years, D.No.92-17-1598, Near Vijetha Public School, A.T. Agraharam, Remireddy Nagar, Guntur - 522 004, Guntur District, A.P.

పై నెంబరు దావాలో వాదిగారు ప్రతివాదుల యొక్క ఇంటిపేరు కాలపురెడ్డికి బదులుగా తాలపరెడ్డి అని తప్పుగా పేర్కొనబడినది. మరియు సదరు ఇంటిపేరు కరెక్టుగా మార్పు చేయమని శ్రీ కోర్టువారి ఎదుట I.A. No.347/2023గా పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **22-02-2024** తేదీకి వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించ బడును. **(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

బోయనపల్లి రాధాకృష్ణ

ఎ.అనిల్‌కుమార్ రాజా

అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహార్ వీధి, కాకినాడ, సెల్: 9440323951

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 52/2016

Between:-

దమ్మాలపాటి వెంకట ప్రసాద్ వగైరాలు ...వాదులు

మరియు

వజ్జా సత్యనారాయణ వగైరాలు .... ప్రతివాదులు

To

D5) వజ్జా సతీష్ బాబు S/o లేటు ఆంజనేయులు R/o ఇర్లపాడు, H/o పొట్లూరు, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 21-02-2024న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానిపై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీపరోక్షమునందు దావాను విచారించి తీర్మానించబడును

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది :- 21-02-2024.

ఇట్లు

రావి సత్యనారాయణ

రావి శ్రీనివాసరావు

CH.శ్రీ రమణి

న్యాయవాదులు, పర్చూరు.

కోడి పందేల నిర్వాహకుల అరెస్టు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల రూరల్ పరిధి గ్రామం జమ్మలమడక గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న 9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద రూ.11960, ఒక కోడిని స్వాధీనపరుచుకున్నట్లు మాచర్ల రూరల్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మాచర్ల రూరల్ పిఎస్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకారపాలను పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.

టిప్పర్ ఢీకొని విద్యార్థిని మృతి

ప్రజాశక్తి తెనాలి

ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువతి టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని రామలింగేశ్వరపేట రైస్ కాలనీకి చెందిన చెరుకూరి దివ్యశ్రీ (20) బి సి ఏ తృతీయ సంవత్సరం చదువుతోంది. స్నేహితురాలితో కలిసి ద్విచక్ర వాహనంపై మంగళవారం దుగ్గిరాల వెళ్ళింది. తిరిగి వచ్చే క్రమంలో నందివెలుగు దాటిన తర్వాత వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొంది. ప్రమాదంలో దివ్యశ్రీకి తీవ్రగాయాలయ్యాయి. వెనుక ఉన్న స్నేహితురాలు కూడా స్వల్పగా గాయపడగా, స్థానికులు స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే దివ్యశ్రీ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి తెనాలి

అనధికారికంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక రామలింగే శ్వరపేట శివారు గురవయ్య కాలనీకి చెందిన బాలు అనధికా రికంగా మద్యం నిల్వలు కలిగి ఉన్నాడన్న సమాచాం ంతో పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

తాడికొండలో రౌడీషీటర్ హల్‌చల్

ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - తాడికొండ

మద్య మత్తులో రౌడీ షీటర్ షేక్ రియాజ్ ఒక వ్యక్తి పై దాడి చేసి గాయపరిచిన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం బడేపురం గ్రామానికి చెందిన చొప్పవరపు పరమేశ్వరరావు ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం పరమేశ్వర రావు కుమారుడు ఇంటికి చేరుకోకపోవడంతో గాలింపు చేపట్టిన పరమేశ్వరరావు తాడికొండ చింతచెట్టు సెంటర్ వద్ద షేక్ రియాజ్‌ను విచారించాడు. ఈ క్రమంలో ఇద్దరికీ మాట మాట పెరిగి రియాజ్ రాయితో పరమేశ్వరరావు తల,ముఖం పై తీవ్రంగా దాడి చేశాడు. స్పృహ తప్పి పడిపోయిన పరమేశ్వరావును చూసి రియాజ్ అక్కడ నుంచి పరారయ్యాడు. స్థానికుల సాయంతో 108 ద్వారా జిజిహెచ్ కు తరలించి బాధితునికి చికిత్స అందించి కేసు నమోదు చేసినట్లు సీఐ సిహెచ్ ప్రభాకర్ రావు తెలిపారు. రియాజ్ పై తాడికొండ పోలీస్ స్టేషన్లలో మర్డర్ కేసులు నమోదు అయ్యి ఉన్నాయి.

బిసి ల ప్రయోజనాలకు తిలోదకాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

బిసిల ప్రయోజనాలకు వైసిపి ప్రభుత్వం తిలోదకాలిచ్చిందని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రాత్రి రాజధాని ప్రాంతం తుళ్లూరులో జరిగిన 'జయహో బిసి కార్యక్రమం లో శ్రీనివాసరావు మాట్లాడుతూ,వైసిపి ప్రభుత్వం బిసిలకు చెందిన 32 పథకాలను నిలిపివేసిందని అన్నారు. టిడిపి హయాంలో బిసి సబ్ ప్లాన్ పేరిట రూ 32 కోట్లతో పలు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. 27 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా వైసిపి ప్రభుత్వం బిసి యువత కు ఉద్యోగాలు లేకుండా చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,టిడిపి అధికారం లోకి రాగానే బిసి రక్షణ చట్టం తీసుకు రావడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో బిసి సంఘం, జన సేన నాయకులు పాల్గొన్నారు.తొలుత జ్యోతి బా పూలే, ఎన్టీఆర్ విగ్రహాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తిరుమల ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - నరసరావుపేట

మండలంలోని జొన్నలగడ్డ తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం హైదరాబాద్‌కు చెందిన జస్ట్ డైల్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. జస్ట్ డైల్ కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.2.76 లక్షల వార్షిక వేతనం ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారిని కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ రావెల సత్యనారాయణ, చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, వైస్‌చైర్మన్ బత్తిన నాగేశ్వరరావు, కోశాధికారి దండా బ్రహ్మానందం, ప్లేస్మెంట్ ఆఫీసర్ సాంబశివరావు అభినందించారు.

భూ హక్కు చట్టం రద్దు కోసం లాయర్ల దీక్షలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజల ఆస్తులకు రక్షణ లేని భూమి యాజమాన్య హక్కు చట్టం జీవో 27/2023 ను రద్దు చేయాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారూరి లింగారెడ్డి డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయవాది గుమాస్తాలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు మంగళవారం 5వ రోజుకు చేరాయి. దీక్షల్లో న్యాయవాదులు షేక్ జానీ ఖాజావలి, గుజ్జర్లపూడి సురేష్‌బాబు, ఉల్లం మధుబాబు, వర్మ, న్యాయవాది గుమాస్తా పెండెం రత్నర్నాజు కూర్చున్నారు. ఎన్.వేణుగోపాల్, డి.శ్రీనివాస్, డి.దస్తగిరి, పివిఎన్ఎస్. శాస్త్రి, జి.అజయ్, కె.వెంకటేశ్వరరావు, రామిరెడ్డి, వీరభాస్కర్‌రెడ్డి, బాబూరావు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 75 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజల నుండి 75 అర్జీలను జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, ఐసిడిఎస్ పీడీ ఉమారాణి, డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్ స్వీకరించారు. అర్జీదారులకు రెడ్‌క్రాస్ సొసైటీ భోజనాలు ఏర్పాటు చేసింది.

ప్రోటోకాల్ పాటించడం లేదని కౌన్సిలర్ ఫిర్యాదు

ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని మున్సిపల్ కమిషనర్ వైసిపి నేతలకు వత్తాసు పలుకుతున్నారని వినుకొండ పట్టణం 5వ వార్డు టిడిపి కౌన్సిలర్ అంజలీదేవి ఫిర్యాదు చేశారు. అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో తనకు సమాచారమైనా ఇవ్వలేదని చెప్పారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్బలంతో అధికారులు కూడా తమకు అన్యాయం చేస్తున్నారన్నారు. తానే కౌన్సిలర్‌నంటూ 5వ వార్డు వైసిపి నేత అచ్చురామూర్తి బహిరంగంగా చెబుతున్నారని, అధికారుల నుండి కూడా దీనికి స్పందనేమీ లేదని అన్నారు. కార్యక్రమంలో వినుకొండ పట్టణ మాజీ కౌన్సిలర్ పివి సురేష్‌బాబు, టిడిపి నాయకులు పివి సుబ్బారావు, వి.రాజశేఖర్, బి.గోవిందరాజులు, డి.నాగార్జున పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

దేశవ్యాప్తంగా 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు మండల కేంద్రమైన ముప్పాళ్లలోని ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలనూ విస్మరించిందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతోందని, కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఈ అంశాలతోపాటు ఉపాధి హామీ చట్టానికి నిధులు చాలని, ఏడాదికి 200 పని దినాలు కల్పించి రూ.600 దినసరి కూలివ్వాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి పంటలకు మద్దతు ధరలివ్వాలన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును నిలిపేయాలని కోరారు. ఈ అంశాలపై చేపట్టే బంద్‌లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జి.జాలయ్య, ఎన్.సాంబశివరావు, టి.అమరలింగేశ్వరరావు, పి.సైదాఖాన్, సిహెచ్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు

ప్రజాశక్తి - వినుకొండ

బంద్ జయప్రదం కోసం ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. జిల్లా నాయకులు మారుతి వరప్రసాద్ మాట్లాడారు. బి.శ్రీనివాసరావు, యు.రాము, సిపిఎం నాయకులు బి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మునివెంకటేశ్వర్లు, ఎఐసిసిటియు నాయకులు జి.ఫిరోజ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ ఎలాంటి భద్రతలేని స్థితిలో వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారని, పనుల్లేక కుటుంబాలు గడవడం కష్టమవుతోందని చెప్పారు. ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయడంతోపాటు పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలని కోరారు. పని ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. టి.శ్రీనివాసరావు, కె.చిన్నమ్మాయి, వాణి, మేరమ్మ, నరసమ్మ, రత్నకుమారి, వాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అప్రెంటీస్ జీవోలు దహనం

ప్రజాశక్తి - వినుకొండ

ఉపాధ్యాయ నియామకాల్లో బానిస వ్యవస్థగా ఉన్న అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు జీవో ప్రతులను పట్టణంలోని ప్రధాన వీధుల్లో నాయకులు మంగళవారం దహనం చేశారు. ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ 1994లో ప్రవేశపెట్టిన అప్రెంటిస్‌ను 18 ఏళ్లపాటు పోరాడి 2012లో రద్దు చేయించామని గుర్తు చేశారు. 30 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే ఐదేళ్లుగా డీఎస్సీని విడుదల చేయకుండా ఇప్పుడు 6,100 పోస్టులతోనే, అదికూడా అప్రెంటిస్ విధానంలో నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసగించడమేనన్నారు. తక్షణమే ప్రభుత్వం పున్ణ సమీక్షించుకుని 30 వేల ఖాళీల భర్తీకి అప్రెంటిస్ లేని డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో రివర్స్ విధానాలు పరిపాటయ్యాయని, ఉపాధ్యాయుల పోస్టులు రద్దు చేస్తున్న జీవో 117ను వెంటనే తొలగించాలని కోరారు. నిరసనలో నాయకులు పి.ఎ. జిలాని, ఎం.పోలయ్య, పి.రమేష్‌బాబు, జి.నాగేంద్రుడు, ఇ.వెంకటరెడ్డి, డి.వి.లింగయ్య, డి.రవికుమార్, జి.రామారావు, బి.భీమ్లా, బి.భాస్కర్, వి.నాగేశ్వరరావు, జి.ప్రసాద్, బి.గోవింద్ నాయక్, సిహెచ్. తిరుపతిరెడ్డి, సిహెచ్.మల్లికార్జున, సూర్యప్రకాష్, కాలేషావలి, పి.ప్రకాశరావు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రశంశా పత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్లో ఇన్‌స్పైర్ జిల్లా వైద్య విజ్ఞానిక ప్రదర్శన మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో, శాస్త్రీయ వైఖరితో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పరిష్కార మార్గం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లుగా నూతన అంశాలపై సైన్స్ అండ్ టెక్నాలజీ విషయాలను, పాఠశాల విద్యా వ్యవస్థలో పెను మార్పులు తెచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఐఎఫ్ జ్యూరీ మెంబర్ డాక్టర్ మహిమ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

19న ఉమ్మడి గుంటూరు జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని రావిపాడురోడ్డు వాగ్దేవి డిగ్రీ కాలేజీలో ఈనెల 19న ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ కబడ్డీ పురుషుల జట్టు ఎంపిక ఉంటుందని జిల్లా కార్యదర్శి ఎం.సుబ్బరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంపికలు మొదలవుతాయని, హాజరయ్యేవారు 85 కిలోలలోపు ఉండాలని, ఆధార్ కార్డును తప్పనిసరిగా తెచ్చుకోవాలని, వివరాల కోసం 7799880670, 9052035335 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

న్యాయం చేయకుంటే లావాదేవీలను అడ్డుకుంటాం

దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అధికారులకు బాధిత రైతుల హెచ్చరిక

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అప్రైజర్‌గా పని చేసిన నాగార్జున కొద్ది నెలల కిందట మోసం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో బంగారాన్ని కోల్పోయిన బాధిత రైతుల సమావేశం బ్యాంకు వద్ద మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడుతూ బ్యాంకులో బంగారం కనిపించకుండా పోయి 8 నెలలైనా బ్యాంకు క్రింది స్థాయి అధికారులు, పైస్థాయి అధికారులు చెప్పే మాటలకు పొంతనే ఉండడం లేదని అన్నారు. ఈ విషయంపై వివిధ స్థాయిల్లో అధికారులను అనేకసార్లు కలిసినా రైతులకు న్యాయం చేయడం లేదని, కనీసం హామీ ఇవ్వడం లేదని విమర్శించారు. గతేడాది అక్టోబర్‌లో రీజనల్ మేనేజర్ స్థానిక బ్యాంకు వద్దకు వచ్చి బాధిత రైతులతో మాట్లాడారని, మూణ్ణెల్లలో సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పి నాలుగు నెలలైనా రైతులకు బంగారం అందించలేదని చెప్పారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు సరైన చర్యలు తీసుకోకుంటే బాధితుల కలిసి బ్యాంకు వద్ద ఆందోళనకు పూనుకుంటామని, సమస్యను పరిష్కరించే వరకూ బ్యాంకు లావాదేవీలను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, ఎం.రామకష్ణారెడ్డి, ఎస్‌కె.కరిముల్లా, ఐ.రాంబాబు, ఎ.బాణికిషోర్, కెఆర్.బాజివాలి, ఎస్‌కె.నాగుల్ షరీఫ్, జి.వెంకటరమణ, జె.శ్రీధర్‌బాబు, పి.సాంబశివరావు కె.వీరమ్మ, ఎ.బాజీ, ఎస్‌కె.రవుఫ్, జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న బాధిత రైతులు, నాయకులు

ప్రతి ఇంటి నీటి కనెక్షన్‌ను పరిశీలించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్లు పరిశీలించి, ఎక్కడైనా డ్రైన్‌ని క్రాస్ చేస్తుంటే వెంటనే తొలగించి, డ్రైన్‌కు దూరంగా తిరిగి ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఏఈలను ఆదేశించారు. మంగళవారం శారదాకాలనీ రిజర్వాయర్‌లో ఇంటింటి వాటర్ సర్వేకి ప్రత్యేక విధులు కేటాయించబడిన ఏఈలు, డిఈఈలతో కమిషనర్ క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. శారదా కాలనిలో ప్రతి ఇంటి కనెక్షన్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనారోగ్యానికి గురైన వారి ఇంటిలో తప్పనిసరిగా క్లోరిన్ శ్యాంపిల్స్‌తీసి, వారు వినియోగిస్తున్న నీరు, వాటర్ ట్యాంక్‌లపై సమగ్ర వివరాలు సేకరించాలని ఆదేశించారు. శారదా కాలనిలోని కొన్ని వీధుల్లో రెండు పైప్‌లైన్లు ఉన్నాయని, వాటిలో ఒక లైన్‌ని తొలగించా లన్నారు. శారద కాలని, లాంచేస్టర్ రోడ్, ఐపిడి కాలనీల్లో 7 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంప్‌లకు పోలేశ్వరరావు,

ఎఇలతో మాట్లాడుతున్న కమిషనర్

బాలాజీబాష, రెహ్మాన్‌కు పర్యవేక్షక బాధ్యతలు అప్పగించామన్నారు. అలాగే శారదాకాలనీ పట్టణ ఆరోగ్యకేంద్రంలో మంగళవారం చికిత్స తీసుకుం టున్న వారితో మాట్లాడగా వారు గత కొనేళ్ళుగా మినరల్ వాటర్‌ప్లాంట్ నుండి తెచ్చుకున్న నీటిని తాగుతున్నామని, ప్రస్తుతం తమకు విరేచనాలు, వాంతులు అవుతున్నాయని తెలిపారు. వెంటనే స్పందించిన కమిషనర్ శారదా కాలని, ఐపిడి కాలని, సంగడిగుంట ప్రాంతాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌లను తనిఖీ చేసి, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రమాణాలు పాటించని వాటి వివరాలతో నివేదిక ఇవ్వాలని ఎంహెచ్‌ఓని ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజిలోని రీజినల్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ సివిల్ సర్జన్ బాక్టీరియాలజిస్ట్ సూచనల మేరకు నగరంలోని పానీ పూరి బండ్లు కూడా అనారోగ్య సమస్యలకు కారణం అవు తున్నా యని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవా లని కమిషనర్‌కి లిఖితపూర్వకంగా సూచించారు. స్పందించిన కమిషనర్ శానిటరీ డివిజన్ల వారిగా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు శ్యాంపిల్స్ సేకరించాలని ఆదేశించారు. రోడ్ల పక్కన తిను బండారాల అమ్మకందార్లు కూడా తప్పనిసరిగా ఈగలు వాలకుండా, దుమ్ము పడ కుండా తగిన ఏర్పాట్లు చేసుకో వాలని తెలియచేయా లన్నారు. పర్యటనలో ఎస్ఈ (ఎఫ్ఏసి) సుందర్రామిరెడ్డి, ఈ.ఈ.లు కోటేశ్వరరావు, కొండారెడ్డి, కార్పొరేటర్ డి.వంశీ, డిఈఈలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్న శివశంకర్

అగ్ని ప్రమాద బాధితుల వివరాలు తెలపండి

ప్రజాశక్తి దుగ్గిరాల

స్థానిక శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతుల వివరాలు తెలియకపోవటం విచారకరమని వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక టర్మరిక్ అసోసియేషన్ హాలులో మంగళవారం కాజా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అగ్ని ప్రమాద బాధితుల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్ మాట్లాడుతూ ఎంతమంది రైతుల పసుపు ఉన్నది, ఎన్ని బస్తాలకు బీమా చేసి ఉన్నది వివరాలు తెలియలేదన్నారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని బీమాకు నష్టపరి హారానికి వ్యత్యాసం ఉన్నట్లయితే కోల్డ్ స్టోరేజ్ యజమాని చెల్లించాలి లేదా ప్రకృతి విపత్తుల సహాయ నిధి నుండి ప్రభుత్వం చెల్లించాలని కోరారు. విచారణ కమిటీ చైర్మన్ మరియు తెనాలి సబ్ కలెక్టర్ ను బుధవారం కలవనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అగ్ని బాధితుల కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య, ఎం శివ సాంబి రెడ్డి, జె బాలరాజు, వై బ్రహ్మేశ్వరరావు, ఎన్ యోగేశ్వరరావు, ఎం నాగమల్లేశ్వరరావు, చంద్రశేఖం పాల్గొన్నారు.

20న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ దేశంలో మత ఉద్రిక్తతలను సృష్టిస్తున్న బిజెపి, దానికి అంటగాగుతున్న రాజకీయ పార్టీలను ఓడించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. ప్రజలందరి సంక్షేమ కోసం ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకొస్తున్న వామపక్షాలను బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పట్టణ కమిటీ సమావేశం మంగళవారం రాత్రి కొట్టె కరుణాకరరావు అధ్యక్షతన తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు, జనసేన ఎందుకు మద్దతిస్తున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం ప్రాజెక్టు తదితర అన్ని విషయాల్లోనూ బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేసిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి దాని ప్రభావంతో అన్ని వర్గాల ప్రజలపై భారాలు పడటానికి ప్రథమ ముద్దాయి బిజెపి అని మండిపడ్డారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. లౌకికశక్తిని దెబ్బతీసి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల అంగన్‌వాడీ, ఆశ, మున్సిపల్ కార్మికులపై నిర్బంధం ప్రయోగించడం సరికాదన్నారు. వారి సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైల్వే స్థలాల్లో ఉంటున్న పేదలకు పట్టాలివ్వాలని కోరారు. ఈ నెల 20వ తేదీ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

16న బంద్, సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఉండవల్లి సెంటర్‌లో మినీ లారీ స్టాండ్ వద్ద, నెహ్రూ బొమ్మ సెంటర్‌లో కూడా కరపత్రాలు పంచి మాట్లాడారు. నులకపేటలో ఆటో యూని యన్ కార్యాలయంలో పికెఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి మాట్లాడుతూ రద్దు చేసిన కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమ ంలో జిల్లా కోశాధికారి రాజశేఖర్, ఎస్‌కె సైదా, వి.శ్రీను, కె.బాలు, కోటిరెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందులో భాగంగా పెదనందిపాడు లో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని. జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు పిలుపునిచ్చారు, మంగళవారం పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో రైతు, సిఐటియు నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, చుక్కా యానాదులు, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ఫిరంగిపురం :** 16న సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఫిరంగిపురంలో ఆటో స్టాండ్‌లు, గ్రామపంచాయతీ కార్మికులు, రైతులలో ఈ ప్రచారం చేశారు. కరపత్రాలు

తాడికొండలో

పంపిణీ చేశారు.

కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, నాయకులు షేక్ మస్తాన్‌వలి, మార్పుల వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - తుళ్లూరు : దేశ వ్యాప్తంగా కార్మిక,రైతు సంఘాల పిలుపు మేరకు ఈ నెల 16 వ తేదీన జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు కోరారు. రాజధాని అమరావతి లోని విట్, ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ ల వద్ద సమ్మె జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆటో యూని యన్ నాయకులు జె నరేంద్ర,రవి, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : 16న సమ్మె జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నడపనేని శివాజీ కోరారు. మంగళవారం మండలంలోని తాడికొండ అడ్డరోడ్డు తాడికొండ బస్టాండ్ వద్ద ఆటో యూనియన్ నాయకులతో, ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి లక్ష్మనరావు, ఆటో వర్కర్స్ పాల్గొన్నారు

మంగళగిరి హెడ్ పోస్ట్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల పోస్ట్‌కార్డు ఉద్యమం

ప్రజాశక్తి మంగళగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓపిఎస్ అమలు చేయాలని, తదుపరి మేనిఫెస్టోలో పెట్టాలని, అదేవిధంగా టిడిపి , జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తమ పార్టీల మేనిఫెస్టోలో పెట్టాలని కోరుతూ మంగళవారం మంగళగిరి యు టిఎఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పిఎఫ్ రుణాలు ఇవ్వాలని, ఏపీ జి ఎల్ ఐ రుణాలు, సరెండర్ లీవ్ అమౌంట్, ఫీజు రీయింబర్స్మెంట్ తదితర సమస్యలు పరిష్కరించాలని పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుసుమ కుమారి, యుటిఎఫ్ నాయకులు టి ఆంజనేయులు, ఏ శ్రీనివాసరావు, సిహెచ్ సత్య శివ నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, టి భాస్కరరావు, వీర్రాజు, ఏ కోటేశ్వరరావు, పి అరుణ్ కుమార్, డి అంకారావు, అన్నపూర్ణ, ఇందుమతి, పుష్పావతి పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన డైరెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్నకుమార్, బ్రిటీష్ కౌన్సిల్ లైబ్రరీస్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి, బ్రిటీష్ కౌన్సిల్ లైబ్రరీస్ హెడ్ మేఘా కక్కర్ సందర్శించారు. పౌర గ్రంథాలయాల డిజిటలైజేషన్, పేద విద్యార్థులకు బాసటగా ఉండి, ఉచిత సాఫ్ట్‌వేర్ పాలసీ అంశాలపై స్థానిక అధికారులతో చర్చించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు జి.మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల జాన్సీలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

భారత విద్యార్థి ఫెడరేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థులకు అన్ని అంశాలపై తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని వర్సిటీలో ఉన్న మౌలిక సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నవిత, యూనివర్సిటీ అధ్యక్షులు సంతోష్, నాయకులు రాజేష్, దిలీప్, కోటి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న సీఈఓ ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్

జె.ఇ.ఇ మెయిన్స్‌లో సత్తా చాటిన ఎన్ఆర్ఐ విద్యార్థులు

ప్రజాశక్తి తెనాలి

జె.ఇ.ఇ.మెయిన్స్ ఫలితాలలో ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని సీఈవో ఉమామహేశ్వరరావు వెల్లడించారు. ఫలితాలు విడుదలైన అనంతరం విద్యార్థులను ఆయన కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షకు హాజరైన విద్యార్థులలో జె జగన్నాథ సూరి 99.85 శాతం, ఎం రోహిత్ 99.81శాతం మార్కులను సాధించారన్నారు. మరో 44 మంది విద్యార్థులు 90 శాతం మార్కులు సాధించారన్నారు. తెనాలి చరిత్రలో ఈ ఫలితాలు సంచలనమన్నారు. జెఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో కూడా ఇదే ఒరవడి కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రిన్సిపాల్స్ శివన్నారాయణ, కృష్ణారెడ్డి, అధ్యాపకులు కిషోర్, స్కూల్ డీన్ కిషోర్ బాబు, ఎన్నారై డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ లాజరస్, సిబ్బంది పాల్గొన్నారు

18 నుండి విఆర్ఎల రిలే దీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు : వీఆర్ఏల సమస్యల పరిష్కారానికై ఈనెల 18, 19, 20 తేదీలలో విజయవాడలో జరిగే రిలే దీక్షలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక పాత గుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విఆర్ఎల సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు వడ్డే బాజీ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలు పేరుకుపోయాయని పదేపదే విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోని నేపథ్యంలో, పోరాటం అనివార్యమని సంఘం నిర్ణయించిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన రూ.300ల డి.ఎ జిఒను రద్దు చేయటమే కాకుండా, అంతకు ముందు చెల్లించిన డిఎను కూడా విఆర్ఎల నుండి రికవరీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇటీవల

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

పోరాటాల ఫలితంగా రూ.500లు డిఎ పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చిందని, ఎన్నో పోరాటాల తర్వాతే ఈ జిఒ వచ్చిందన్నారు. తెలంగాణ మాదిరి పేస్కేలు అమలు, డిఎ బకాయిలు చెల్లింపు, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించడం, అర్హులైన అందరికీ వారందరికీ ప్రమోషన్లు వంటి ప్రధాన డిమాండ్ల సాధనకు తలపెట్టిన రిలే దీక్షల్లో విఆర్ఎలు అందరూ పాల్గొనాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ 2018 నుండి 2024 జనవరి నాటికి ప్రతి ఒక్క విఆర్ఏ దగ్గర నుండి రూ.21,900లు డిఎల రూపంలో ప్రతి ఒక్క విఆర్ఎ కోల్పోయాడన్నారు. వీఆర్ఏలను ఇంత దారుణంగా దెబ్బ తీసిన ప్రభుత్వం లేదని అన్నారు. కావున విఆర్ఎలు అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో విఆర్ఎల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.నాగులమీరా, నాయకులు రవీంద్రబాబు, సాంబశివరావు, ఆదామ్ షఫీ, సురేష్ తదితరులు మాట్లాడారు.

కోటప్పకొండ తిరునాళ్లపై తొలి సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర పండుగైన కోటప్పకొండలో తిరునాళ్ల వచ్చేనెల 8వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై తొలిగా సమీక్షించారు. సందర్శకుల సౌకర్యార్థం ప్రతి ప్రదేశంలో గుర్తింపు బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని చెప్పారు. సందర్శకులకు అవరమైన చోట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పాత కోటయ్య గుడి వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అనౌన్స్ సిస్టం ఏర్పాటు చేయాలని, దానిని కమాండ్ కంట్రోల్ రూముతో అనుసంధానం చేయాలని చెప్పారు. అగ్నినిమాపక శాఖ అవసరమైన అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ విధులు కేటాయించిన అన్ని శాఖలు వారి వారి విధులను నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించి సందర్శకులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. క్యూ లైన్లలోని వారికి మంచి నీరు, మజ్జిగ అందించాలన్నారు. అన్ని ప్రాంతాలలో మరుగు దొడ్లు అవసరమైన చోట ఏర్పాటు చేయాలని తిరునాళ్ళలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలన్నారు. మెట్ల మార్గంలో అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. సమీక్షలో జిల్లా రెవిన్యూ అధికారి కె.వినాయకం, జిల్లా ఆటవీ శాఖాధికారి రామచంద్రరావు, కోటప్పకొండ ఆలయ చైర్మన్ రామకృష్ణ, కొండలరావు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పది రోజుల్లో 100 పడకలతో మెడికల్ కళాశాల ప్రారంభం : ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గం బ్రాహ్మణపల్లిలోని కామేపల్లి రెవెన్యూ పరిధిలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల వద్ద వంద పడకలతో వైద్యశాలను మరో 10 రోజుల్లో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు మెడికల్ కాలేజీ వద్ద ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. రూ.500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలలో మే నెల మొదటి వారం కల్లా వంద పడకల సామర్థ్యంతో వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని, మరొక ఆరు నెలల వ్యవధిలో రెండు నెలలకు వంద పడకలు చొప్పున 6 నెలల్లో 600 పడకల వైద్య సేవలు అందిస్తామని వివరించారు. 2025 జూన్, జూలై నాటికి మెడికల్ కళాశాలలో కూడా పూర్తిచేసి 100 ఎంబిబిఎస్ సీట్లతో అందుబాటులోకి తీసుకొస్తామని, ఇలా మరొక ఐదు సంవత్సరాలు వ్యవధిలో మెడికల్ సీట్లు పెంచి ఎంతో ఖరీదైన మెడికల్ విద్యను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. వైద్యశాల ప్రారంభమైతే కాలినొప్పి నుండి గుండె నొప్పి వరకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో అమరావతి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి అమరావతి

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో 2022 - 23 సంవత్సరానికి ఇన్‌స్పైర్ మానక్ అవార్డుకి జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో మండల కేంద్రమైన అమరావతి లోని శ్రీ రామకృష్ణా హిందూ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆర్.మోక్షిత, నీలిమ జిల్లాలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం ఎం.సీతారామాంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

17 న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఈ నెల 17 వ తేదీన సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ని పురస్కరించుకుని విజయపురిసౌత్ లోని బయ్యారం సమీపంలో సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కె.పాండు నాయక్ మంగళవారం తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లోని మిర్యాలగూడ కు చెందిన అపోలో రిచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని హాస్పిటల్ యాజమాన్యం పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ మేనేజ్మెంట్ శ్రావణ్, మార్కెటింగ్ మేనేజ్మెంట్ రంగా, వైద్యులు విజేందర్, ఝాన్సీ, కృష్ణారెడ్డి, దిలీప్ కుమార్, కొలియ, కె.పాండు నాయక్, డి.రవీందర్‌బాబు, రవి, హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కోసం వినుకొండలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేసేందుకు సీఎం జగన్ రెడ్డి దగా డీఎస్సీని విడుదల చేయటం దుర్మార్గమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మెగా డీఎస్సీని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్, స్తూపం సెంటర్ నుండి నరసరావుపేట రోడ్డు నందుగల అంబేద్కర్ గారి విగ్రహం వద్ద వరకు మంగళవారం ప్రదర్శన చేశారు. ర్యాలీలో పాల్గొన్న జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే నాలుగేళ్లగా ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని వైసిపి ప్రభుత్వం ఇప్పుడు 6100 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. చాలామంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకొని అర్థాకరితో మగ్గుతుంటే ప్రభుత్వం దగా చేసిందన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మ బలిసిన జగన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా యువతను నట్టేట ముంచారని విమర్శించారు. యువతే జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో వికలించి గద్దె దించటం ఖాయమన్నారు. కార్యక్రమంలో బి.శంకర్, ఎల్.శ్రీనివాస్, జానీ, కె.హనుమంతరావు, కిషోర్, ఆనంద్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల్లో వ్యతిరేకత లేకున్నా అసత్య ప్రచారం : ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలోని 2.14 లక్షల మందికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగాలు కల్పించారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. నిరుద్యోగులకు వైసిపి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తే ప్రతిపక్ష టిడిపి అసత్య ప్రచారాలు చేయడం సబబు కాదన్నారు.

6100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంపై నిరుద్యోగ యువత నుండి ఎటువంటి వ్యతిరేకత లేకపోయినా ప్రతిపక్షం అధికార పార్టీపై బురద చల్లుతోందన్నారు. 175 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని తనపై జీవీ ఆంజనేయులు చేసిన ఆరోపణలలో వాస్తవం లేదనే విషయాన్ని అధికారులు నిర్ధారించారని చెప్పారు. బుధవారం నరసరావుపేట పలనాడు బస్టాండ్ వద్ద వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ బహిరంగ సభను ప్రజలు జయప్రదం చేయాలని, నియోజకవర్గం నుంచి వేలాదిగా శ్రేణులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో జయరాం రెడ్డి, బత్తుల చిన్నబ్బాయి పాల్గొన్నారు.

నరసరావుపేటలో మూడోసారి నెల్లూరివారి పోటీ

- నేడు పట్టణానికి రానున్న అనిల్‌కుమార్ యాదవ్
- భారీగా స్వాగతతం, సభ నిర్వహణకు ఏర్పాట్లు చేసిన వైసిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు ఎంపీ అభ్యర్థిగా వైసిపి తరుపున పోటీ చేయనున్న అనిల్ కుమార్ యాదవ్ బుధవారం రానున్నారు. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు వైసిపి శ్రేణులు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. దీంతో పల్నాడు జిల్లాలో రాజకీయం వేడెక్కింది. గతంలో నరసరావుపేట పార్లమెంటు స్థానం నుండి రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఉద్దండులు పోటీ చేశారు. ఇక్కడి నుంచి గెలిచిన వారు దేశ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన కాసు బ్రహ్మానందరెడ్డి, నెదురుమల్లి జనార్దన్‌రెడ్డి, కొణిజేటి రోశయ్యలు ఇక్కడ నుంచి ఎంపీలుగా గెలిచిన వారే. ఈ సారి గత సంప్రదాయాలను పాటించకుండా వైసిపి అభ్యర్థిగా బీసీ సామాజిక తరగతికి చెందిన వారిని పోటీకి పెట్టడం చర్చనీయాంశమైంది. బీసీ సామాజిక తరగతికి చెందిన వారు పార్టీలకు అతీతంగా వైసిపి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిసింది. పార్లమెంట్ పరిధిలో 17 లక్షల మందికి పైగా ఓటర్లుండగా వీరిలో అత్యధిక భాగం బీసీలు కావడం, వీరిలోనూ 1.25 లక్షల మందికి పైగా యాదవ సామాజిక తరగతికి చెందినవారు కావడం గమనార్హం.

నెల్లూరు జిల్లాకు చెందిన నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి 1999లో ఇక్కడి నుండే పోటీ చేసి గెలిచారు. 2004లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పుడు అదే ప్రాంతానికి చెందిన అనిల్ కుమార్ యాదవ్ వైసిపి తరపున పోటీ చేస్తున్నారు. ఆయన కోసం వైసిపి ఇప్పటికే నరసరావుపేటలో కార్యాలయాన్ని, నివాస గృహాన్ని సిద్ధం చేసింది. బుధవారం నరసరావుపేటకు వచ్చే ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పల్నాడు రోడ్డులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. పెట్లూరివారిపాలెం నుంచి ర్యాలీగా సభా ప్రాంగణానికి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి రాంబాబు తదితరులు

బీసీల ద్రోహి శ్రీకష్ణదేవరాయులు : మంత్రి అంబటి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

బీసీలకు ద్రోహం చేసిన లావు శ్రీకృష్ణదేవరాయులు పార్లమెంటు పరిధిలోని ప్రజలను ఓట్లు ఎలా ఆడుగుతారని నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి శ్రేణులతో సమావేశమైన మంత్రి రాంబాబు మాట్లాడుతూ నర్సరావుపేట పార్లమెంటు స్థానాన్ని బీసీలకు వైసిపి ప్రకటించారనే అక్కసుతో పార్టీని శ్రీకృష్ణదేవరాయలు వీడారని అన్నారు. అనీల్‌కుమార్ యాదవ్‌ను ఎంపీగా ఇక్కడి నుండి నుండి గెలిపించాలని, అందులో భాగంగా బుధవారం నర్సరావుపేటలో నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలిరావాలని వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు యార్డు చైర్మన్ ఎన్.రాజనారాయణ, నాయకులు ఆర్.పురుషోత్తం, ఎం.సుబ్బారెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, బి.లింగారెడ్డి పాల్గొన్నారు.

హామీల అమలు కోసం ప్రదర్శన

ప్రజాశక్తి - చిలకలూరిపేట : ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ డిమాండ్ చేశారు. హామీల అమలుకు జీవోల కోసం మున్సిపల్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం సిపిఐ కార్యాలయం వద్ద నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు పి.రామారావు, సిహెచ్.నిర్మల, బి.భగత్‌సింగ్ పాల్గొన్నారు.

వంట సామగ్రి కోసం టిడిపి వితరణ

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి లూదరన్ చర్చ్ కమిటీ సభ్యులు, తమ చర్చి కమిటీ హాల్ వంట సామాన్లకు సహకారం అందించాలని, నారా లోకేష్‌ని కోరగా, మంగళవారం సాయంత్రం టీడీపీ తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర కార్యదర్శి తమ్మిశెట్టి జానకి దేవి లూధరన్ చర్చి కమిటీ హాల్ వంట సామాన్లు నిమిత్తం రూ. 2లక్షల50వేలు చర్చ్ పాస్టర్, కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె కోటేశ్వరరావు, కొల్లి శేషు, బిరుదుగడ్డ రమేష్, దాశెట్టి అరుణ, జనసేన నాయకులు సామల నాగేశ్వరరావు, మేకల రాజా, పసుపులేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలి

ప్రజాశక్తి - తాడికొండ

రెండు సామాజిక తరగ తుల చేతిలో అధికారం బందీగా ఉన్నదని, అన్ని వర్గాలకు సమన్వ యం జరగా లన్నది ఆంధ్ర రాష్ట్ర సమితి లక్ష్యమని ఆ పార్టీ వ్యవసా ్థపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా మంగళవారం నిడు ముక్కలలో స్వగహంలో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అధికారం రెండు సామాజిక వర్గాల చేతిలో బందీ అయ్యిం దన్నారు. గామంలోని దేవాలయాల్లో పూజలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరారు. గుంటూరు, ప్రకాశం,నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో తొలి విడత పర్యటన ఉంటుందన్నారు.

పారిశుధ్య మెరుగుదలకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి తెనాలి

వ్యర్థాల తొలగింపును పరిశీలిస్తున్న రాధిక తదితరులు

మున్సిపల్ చైర్ పర్సన్ తాడిపోయిన రాధిక మంగళవారం పట్టణంలో పర్యటించారు. 17వ వార్డులో పర్యటి ంచిన ఆమె మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను గమనిం చారు. కొన్నిచోట్ల సైడ్ డ్రెయిన్స్ శుభ్రం చేసేందుకు వీలు లేకుండా ఫ్లోరింగ్ చేసిన విధానాన్ని గమనించారు. పారిశుధ్య కార్మికుల ద్వారా కాలువలలో మేటవేసిన వ్యర్థాలను తీయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువలలో వ్యర్థాలను వేయడం ద్వారా మురుగుపారుదలకు అవరోధం ఏర్పడుతుందన్నారు. ఫలితంగా ఎక్కడికక్కడ మురుగు పెరిగిపోయి వర్షాకాలంలో అది రోడ్డు మీదకి పొంగే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు, వ్యాపారులు గమనించి పారిశుధ్యం మెరుగుకు సహకరించాలన్నారు. వ్యర్థాలను డస్ట్ బిన్ ద్వారా వేరుచేసి పారిశు ధ్య కార్మికులకు అందించాలన్నారు. ఆమె వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, ఆర్ట్ కుర్రా శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్ అన్నం పిన్నారావు, నాయకులు తాడిబోయిన రమేష్, ఆనందన్న, కావేటి ఈశ్వర్, ఏ ఈ చైతన్య, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మునిసిపల్ ఎలక్ట్రికల్ గ్రీనరీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌ను నిలుపుదల చేయండి

తహశీల్దార్, ఎస్ఐలకు జడ్‌పిటిసి వినతి

ప్రజాశక్తి దుగ్గిరాల

తహశీల్దార్‌కు వినతి పత్రాలు ఇస్తున్న జడ్పిటిసి తదితరులు

మండల పరిధిలోని పెద కొండూరు ఇసుకరీచ్ నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదని వెంటనే తగిన చర్యలు తీసుకొని నిలుపుదల చేయాలని జెడ్పిటిసి మేకతోటి అరుణ తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కె రవిబాబు, ఎస్ఐ సిహెచ్ ప్రతాప్‌నకు సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చారు. మైనింగ్ శాఖ అనుమతి లేకుండా జరుగుతున్న ఈ అక్రమ రవాణా భారీ వాహనాల ద్వారా ఇసుక తరలిస్తున్నారని దాని వలన కరకట్ట రోడ్లు ధ్వంసం అవుతున్నాయని తెలిపారు. విచ్చలవిడిగా జరుగుతున్న త్రవ్వకాలు బుధవారం ఉదయానికల్లా నిలుపుదల చేయకపోతే ప్రజా ప్రతినిధులు, ప్రజలతో కలిసి ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కర్న్యా రావు నాగేశ్వరరావు గాలం ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 10వ విడత రాట్నాలు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి: చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 10వ విడతలో మంగళగిరి పట్టణంలోని 8, 19, 21, 22, 26 వార్డులకు చెందిన 50 మంది చేనేత మహిళలకు చేనేత కమిటీ నాయకులు రాట్నాలు అంద జేశారు. మంగళవారం మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చేనేత కమిటీ నాయకులైన రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో రాట్నాలు పంపిణీ చేశారు. తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు అర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ తిరువీధులు బాపనయ్య, 22 వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు కాశిన కొండలరావు, బలభద్ర రమేష్, పట్టణ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వడిశా నరేష్, నియోజకవర్గ బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ బూదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రాట్నాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

డంపింగ్ యార్డు పొగతో ఉక్కిరి బిక్కిరి

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పొన్నూరు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ సమీపంలోని నిడుబ్రోలు డంపింగ్ యార్డ్ వ్యర్థాలతో నిండి దుర్వాసన వెదజల్లుతుంది. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాల్సి ఉండగా చెత్త, వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో పొగ కమ్మేస్తుంది. పొన్నూరు, చందోలు, రేపల్లె ప్రధాన మార్గం కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఆ రోడ్డులో రాకపోకలు సాగిస్తుంటాయి. యార్డ్ నుంచి పొగ వ్యాపిస్తుండడంతో ప్రయాణం సాగించేందుకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రజలకు అసౌకర్యంగా మారిన డంపింగ్ యార్డులో కమ్మేస్తున్న పొగను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

మీడియాతో మాట్లాడుతున్న పారేపల్లి మహేష్

స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి మంగళగిరి :స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ మంగళవారం ధన్యవాదాలు తెలియజేశారు. మంగళగిరి షరాఫ్ బజార్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మీడియాతో మాట్లాడారు. స్వర్ణకారులు వృత్తి కోల్పోయి అప్పుల పాలై చాలామంది ఆత్మహత్య చేసుకున్నరని, గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తూ చివరికి నిరాహార దీక్షలు చేసినా, గత ప్రభుత్వా లు స్పందించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ ఈ విషయంపై స్పందించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తద్వారా స్వర్ణకారుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ విజయసాయి రెడ్డి, ఎమ్మెల్సీ హనుమంతరావు, మంగళ గిరి నియోజకవర్గ ఇన్చార్జి గంజి చిరంజీవి, మాజీ శాసన సభ్యురాలు కాండ్రు కమల, చిల్లపల్లి మోహన్ రావులకు ధన్యవాదాలు తెలిపారు.

వధువరులకు ఆలపాటి పెళ్లికానుక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అంది స్తున్న పెళ్లికానుకలో భాగంగా తెనాలి మండ లం కొలకలూరు గ్రామస్తులు కట్టా కోటేశ్వరరావు, శ్రీదేవి దంపతుల కుమార్తె లక్ష్మి తిరుపతమ్మ వివాహం సందర్భంగా మంగళవారం ఆమెకు మంగళసూత్రం అందజేశారు. స్థానిక నేతలు వధువుకు సం ప్రదాయంగా చీర, సారే అందించారు. పెళ్లి కానుకను అందుకున్న వధువు కుటుంభ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

ప్రజాశక్తి మంగళగిరి,తాడేపల్లి

తాడేపల్లిలోని సిఎం ఇంటి ముట్టడికి యత్నించిన ఎబివిపి విద్యార్థి సంఘం నాయకులను తాడేపల్లి , మంగళగిరి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని మంగళగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఆందోళనా కారులను బిజెపి జాతీయ కార్య దర్శి సత్యకుమార్ పరామర్శిం చారు. అనంతరం మీడి యాతో మాట్లాడారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లి పొత్తులపై మాట్లాడు తున్నారని, త్వరలో బిజెపి నిర్ణయా న్ని తెలియ జేస్తుందని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని అన్నారు. మూడు రాజధా నుల పేరుతో రాష్ట్రాన్ని మోసం చేశారని విమర్శించారు. ఈ సందర్భంగా స్వల్ప పెనుగులాట జరిగింది. మినీ డిఎస్‌సి వద్దు మెగా డిఎస్‌సి ముద్దు అంటూ నినాదాలు చేశారు.

తప్పుడు నివేదికలతో ఓటు నమోదు చేస్తే చర్యలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తప్పుడు సర్టిఫకెట్లతో ఓట్లు నమోదు చేపిస్తే వారిపై చర్యలు తీసుకుంటామాని ఇఆర్ఓ శ్రీకర్ అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. సమావేశంలో శ్రీకర్ మాట్లాడుతూ ఓటు మార్పులు, చేర్పుల ప్రక్రియ జరుగుతుదని, ఎవరైన ఉంటే వెంటనే చేయించుకోవాలన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుడు బిఎల్ఓలు వివిధ కారణాలతో చనిపోయిన వారి ఓట్లను తొలగించలేదని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులను తహశీల్దార్ కార్యాలయంలో ఎఇఆర్ఓలు ఉంటారని వారికి తెలియజేయాలని ఇఆర్ఓ శ్రీకర్ తెలిపారు. వారు స్పందించని ఎడల మకు తెలియ చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులకు అధికారులకు స్వల్ప వాగ్వాదం జరిగింది. మండల స్థాయిలో పట్టించుకోకుంటే జిల్లా అధికారులకు, ఎలక్షన్ సిఇఒకు ఫిర్యాదు చేస్తామని టిడిపి నాయకులు తెలిపారు. ఇఆర్ఓ శ్రీకర్ మాట్లాడుతు అధికారులను బెదిరించడం సమంజసం కాదన్నారు. సమస్యను తాము పరిష్కరించకపోతే ఎక్కడైనా ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు.

గ్రామాల్లో శాస్త్రవేత్తలు బృందం పర్యటన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తల బృందం మంగళవారం తెనాలి రూరల్ గ్రామాలైన హాఫ్ పేట, ఖాజీపేట, కొలకలూరు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ ప్రధాన పంటలైన మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించి స్థానిక రైతులకు సలహాలు, సూచనలు చేశారు. మొక్కజొన్నలో పేనుబంక, జొన్న పంటలో కాండం, తొలచే పురుగు, మినుము, పెసర పంటలకు ఆకుతొలచే పురుగులు పంటనష్టం కలిగిస్తాయని తెలిపారు. పంటలకు తెగుళ్లను వ్యాప్తిచేసే రసంపీల్చే, కత్తెర పురుగుల ఉనికిని గమనించి, వాటి నివారణకు, పంటలకు కావాల్సిన మందులను ఎంత మోతాదులో తీసుకోవాలి, పంటల్లో పిచికారి చేసే విధానాలను రైతులకు వివరించారు. రైతులు చీడ పీడలను,

హానికరమైన తెగుళ్లను గుర్తించి వాటి నివారణ చర్యలు చెప్పట్టినట్లైతే పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గుంటూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ పి రామాంజనేయులు, గుంటూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలతావాణి, తెనాలి ఎడిఎ ఉషారాణి, ఎఓ ప్రేమ సాగర్, విజయమోహన్, వివిఎ లు, రైతులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు రానున్న ఎన్నికల్లో ప్రజలు తమనే గెలిపిస్తారని పొన్నూరు శాసనసభ్యులు వెంకట రోశయ్య పేర్కొన్నారు. స్థానిక వి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం వైయస్సార్ ఆసరా నాలుగో విడత రుణమాఫీ చెక్కుల పంపిణీ చేశారు. మాజీ జడ్పిటిసి కోట శ్రీనివాసరావు అధ్యక్షతన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతు గత టిడిపి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని మొండి చేయి చూపించిందని విమర్శించారు. అధికారం కోసం వెంపర్లాడుతున్న చంద్రబాబునాయుడు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నోరు మెదపటం లేదన్నారు. జనాభాలో 51 శాతం గా ఉన్న మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భారత దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. వైసిపి గుంటూరు పార్లమెంట్ సమన్వయకర్త ఉమ్మారెడ్డి వెంకట రమణ మాట్లా డుతూ ఆసరా రుణమాఫీ ద్వారా లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చిన జగన్ ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవా లన్నారు. రానున్న ఎన్నికల్లో పొన్నూరులో ఎమ్మెల్యే రోశయ్యను, గుంటూరులో పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు రూ.13.10 కోట్ల చెక్కును అందజేశారు.

ఆసరా సభలో ఎన్నికల ప్రచారం : టిడిపి

ఆసరా (డ్వాక్రా రుణమాఫీ) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిబంధనలకు కిలారి వెంకటరోశయ్య తూట్లు పొడిచారని స్థానిక టిడిపి నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆసరా చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఉమ్మారెడ్డి వెంకటరమణకు ఏమైనా సంభంధం వుందా అని వారు ప్రశ్నిం చారు. వేదిక మీద ఏ ఒక్క అధికారి లేకపోవడం ప్రజాస్వామ్యానికి వైసీపీ నాయకులు తూట్లు పొడవటమే అన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘన చేయడంపై కిలారి వెంకట రోశయ్య, సంబంధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో శ్రీకూర్మనాథం, తదితరులు

ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని ఇంటర్ కళాశాలలో మంగళవారం చేబ్రోలు, గుంటూరులోని విజ్ఞాన్ మహిళా జూనియర్ కళాశాలల విద్యార్థులను ఆయన అభినంది ంచారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ జె.మోహనరావు, మహిళా కళాశాల ప్రిన్సిపల్ వై.వెంకటేశ్వరరావు మాట్లా డుతూ 2024 జనవరిఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన ఐ. హనీత్ 99.67, ఎం.స్నేహ 99.46, రోహన్ 98.48, కే.లీలావతి 98.30, బీ. యోగ విజయ్‌కుమార్ 98.07, ఎస్.వెంకట గాయత్రి 96.32, ఏ.దీపిక 95.78, టీ.సంజయ్ తేజ 94.71, పీ.గౌతమ్ 94.61, ఎం.నాగసాయి ప్రకాష్ 93.66, వీ.అభిరామ్ 93.57), నాగమానస 93.56, ఏ.చంద్రిక 93.07, ఏ.థాఫిల్ 93.50, జీ.వైశాలి 92.76, సీ.రేవంత్ 92.11, జీ.పుల్లారెడ్డి 92.05, వీ.నందిని 91.60, వై.నాగకార్తికేయ 90.96 పర్సంటైల్‌తో ప్రభంజనం సష్టించారని పేర్కొన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన 25 శాతం మంది విద్యార్థులు 90 శాతంకు పైగా పర్స ంటైల్ సాధించారన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని, పోటీ పరీక్షల కోసం తాము ఇస్తున్న ప్రత్యేక శిక్షణల ఫలితంగానే తమ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో సత్తా చాటగలుగుతున్నారని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విజ్ఞాన్స్ అధినేత డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

20 నుండి దూరవిద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు రెక్టర్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లతో మంగళవారం వర్సిటీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరవిద్య కేంద్రం విశ్వవిద్యాలయాలకు పట్టుకొమ్మలని వాటిని సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడాలన్నారు. ఆ దిశగా రానున్న పరీక్షలను ఎలాంటి అవకతవకులకు ఆస్కారం లేకుండా ఒక క్రమ పద్ధతిలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అందుకు చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యత వహించాలని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. యూనివర్సిటీ న్యాక్ ర్యాంకు సాధించే దిశలో తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి మొదటి, రెండవ, మూడవ, నాలుగవ సెమిస్టర్ పరీక్షలతో పాటు వార్షిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలకు కోఆర్డినేటర్ డాక్టర్ కె. సోమశేఖర్ మాట్లాడుతూ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ల సందేహాలను డైరెక్టర్, కోఆర్డినేటర్లు నివృత్తి చేశారు. సమావేశానికి వర్సిటీ పరిధిలో ఉన్న 130 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అకాడమిక్ కౌన్సిలర్లు హాజరయ్యారు.

శారదా కాలనీలో సిడిఎంఎ శ్రీకేష్ పర్యటన

అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న శ్రీకేష్

ప్రజాశక్తి-గుంటూరు :శారదా కాలనిలోని ప్రతి ఇంటిలో తాగునీటి సరఫరా జరిగే సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, ఇళ్లల్లో నిల్వ చేసిన నీటిని కూడా తొలగించేలా ఎమినిటి కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఎ) శ్రీకేష్ బి.లత్కర్ తెలిపారు. మంగళవారం నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఆనందరావు, ఇతర అధికారులతో కలిసి శ్రీకేష్ శారదాకాలనీ రిజర్వాయర్, పట్టణ ఆరోగ్య కేంద్రం, వీధుల్లోని పైప్‌లైన్ కనెక్షన్స్‌ని పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. కేంద్రంలో అదనపు వైద్యులు, వైద్య సిబ్బంది, తగిన మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ శారద కాలని రిజర్వాయర్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, లైన్ల వారిగా సీనియర్ ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సిబ్బందిని కేటాయించామని తెలిపారు. పర్యటనలో పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ. ఎన్.శ్రీనివాసులు, జిఎంసి ఎస్.ఈ. సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్‌ఓ మధుసూదన్, ఈ.ఈ.లు కోటేశ్వరరావు, కొండారెడ్డి పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం అవసరం

వర్సిటీ సదస్సులో ఉపకులపతి ప్రొఫెసర్ రాజశేఖర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మహిళా రాజకీయ సాధికారత అనేది ఆహ్వానించదగ్గ విషయమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు మహిళకు పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించినప్పుడే మహిళలతో పాటు దేశాభివృద్ధి కూడా సాధ్యమవుతుందనే నానుడి వాస్తవ రూపంలోకి రావాల్సిన అవసరం ఉందని వర్సిటీ విసి పి రాజశేఖర్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో చట్టసభలలో మహిళ ప్రాధాన్యత రాజకీయ సాధికారత అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం వర్సిటీలోని వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్లో సదస్సు సంచాలకులు డాక్టర్ కెవి. శాంతి శ్రీ అధ్యక్షతన ప్రారంభమయ్యింది. సదస్సులో విసి మాట్లాడుతు అభివృద్ధి చెందిన దేశాలతో సైతం మహిళలకు కనీస హక్కులు కూడా అందని ద్రాక్షగా ఉన్నట్లు వివరించారు. ఈ క్రమంలో చట్టసభలలో మహిళ ప్రాధాన్యం పెరిగితే దేశం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళ సాధికారత విషయంలో ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రాకపోవడానికి కుటుంబ వ్యవస్థ అన్నారు. మహిళలు కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని పలు సర్వేలు తెలిపాయన్నారు. నూతనంగా తెచ్చిన మహిళ చట్టసభ ప్రాతినిధ్య చట్టంలో అన్ని వర్గాలకు తగు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన ఆచార్యులు ప్రొఫెసర్ సత్యప్రియ రౌత్ మాట్లాడుతూ భారత దేశంలో మహిళా కు రాజకీయ చైతన్యం పూర్వపరాలను వివరించారు. చట్టసభ ప్రాతినిధ్య చట్టంలో మహిళ సాధికారతకు పుష్కలంగా అవకాశాలు ఉన్నట్లు వివరించారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారిలో ఉన్న ఆత్మ నూన్యత భావాన్ని తొలగించుకొని పురుషులతో పాటు దీటుగా ఎదగాలని కోరారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ చెందిన డాక్టర్ వాణిశ్రీ జోసఫ్ మాట్లాడుతూ చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం ఎందుకు తక్కువగా ఉంటుందో వివరించారు. మహిళ చట్టసభలలో ప్రాధాన్యతను సంతరించుకుంటే వారు అభివృద్ధి చెందటంతో పాటు సమాజ వికాసానికి దోహదపడిన వారుగా నిలుస్తారని పేర్కొన్నారు. రిజిస్ట్రా ర్ ఆచార్య బి. కరుణ మాట్లాడుతూ చట్టసభలలో మహిళకు ప్రాతినిధ్యం కల్పించే చట్టం రావడం హర్షించదగ్గ విషయమన్నారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ శాంతి శ్రీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న మహిళ స్థితిగతులను వివరించి సమకాలిన అంశాల పై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. వర్సిటీలో మహిళలను, చుట్టుపక్కల గ్రామాల్లో మహిళలను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సదస్సులో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ స్వరూపారాణి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. గంగాధర్ రావు, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, సోషల్ సైన్సెస్ విభాగం డీన్ ఆచార్య త్రిమూర్తి రావు, సిడిసి డిన్ ఆచార్య కే .మధుబాబు, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి. అనిత తదితరులు పాల్గొన్నారు.

రేపటి సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 15న ఫిరంగిపురం మండలం, రేపూడి గ్రామం వద్ద జరిగే వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటున్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్‌తో కలసి ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లపై వెబ్‌ఎక్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేపూడి గ్రామంలో వాలంటీర్లకు వందనం రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొంటున్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బహిరంగ సభ, గ్యాలరీలో విధులు కేటాయించిన అధికారులు వేసవి కాలం దృష్ట్యా సభకు వచ్చిన వారికి అవసరమైన మంచినీరు సిద్ధంగా ఉంచుకొని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పారిశుధ్యం, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. వాలంటీర్లు గంట ముందుగానే గ్యాలరీలకు చేరుకునేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ సభకు వచ్చిన ప్రజలు వెళ్ళే వరకు జిల్లా స్థాయి అధికారులను సమన్వయం చేసుకొని మండల స్థాయి అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వెబ్‌ఎక్స్ కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుండి సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్‌ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి పాల్గొన్నారు.

సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి తదితరులు

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

రేపూడిలో సిఎం పర్యటన ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీతో కలసి పరిశీలించారు. ఫిరంగిపురం సెయింట్‌పాల్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను, రేపూడిలో పియంసి ఇంజినీరింగ్ కళాశాల ఎదుట ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణంలో వేదిక, గ్యాలరీల నిర్మాణ పనులను పరిశీలించారు. వివిఐపీల వాహనాల పార్కింగ్, సభకు హాజరయ్యే వారి వాహనాల పార్కింగ్, రూట్ మ్యాప్‌లపై కలెక్టర్ ఎస్పీతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ పి.శ్రీఖర్, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, ఎస్.ఈ ఆర్ అండ్ బి శ్రీనివాసమూర్తి, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, పంచాయితీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా గేమ్స్‌కు నాగభువన ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

ఆలిండియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి 8వ తేదీ వరకూ కురుక్షేత్రంలో జరిగిన నేషనల్ రైఫిల్ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలలో ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్‌కు చెందిన కర్రి నాగభువన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 573 పాయింట్లతో ఈనెల 21 నుండి 27 వరకూ అస్సామ్‌లో జరిగే ' ఖేలో ఇండియా' యూనివర్సిటీ గేమ్స్‌కు అర్హత సాధించింది. మంగళవారం గుంటూరులోని అకాడమీలో నాగ భువనను అకాడమీ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో పలువురు అకాడమీ షూటర్లు పాల్గొన్నారు.

నాగభువనతో అకాడమీ డైరెక్టర్, షూటర్లు

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించిన ఆర్‌జెడి

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాల విద్య ఆర్‌జెడి బి.లింగేశ్వర రెడ్డి మంగళవారం గుంటూరులోని పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెనాలి పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఒకటి, మూడవ తరగతి విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవటం, రాయటం వచ్చే విధంగా ఉండాలన్నారు. ఐఎఫ్‌బి ప్యానల్స్ ఉపయోగించి బోధన చేయాలన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. నాడు-నేడు, అమ్మఒడ్డి, జగనన్న గోరుముద్ద వంటి పథకాల అమలులో ఎంఇఒలు, హెచ్‌ఎంల పాత్ర కీలకమని, సమిష్టి కృషితో జోన్-3ని ముందుభాగంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో తెనాలి ఉప విద్యాశాఖ అధికారి ఎం.నిర్మల, వివిధ మండలాల ఎంఇఒలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి లింగేశ్వర్‌రెడ్డి